# అనాథ

సమయం రాత్రి మూడు గంటలై ఉంటుంది. ప్రశాంతమైన వాతావరణం, చల్లటి గాలి వీస్తోంది. చీకటి తెరలు విడిపోవడానికింకా కొంత వ్యవధి ఉంది.

నల్లరంగు ఎంబాసిడర్ కారు తారు రోడ్డుమీద సాగిపోతోంది. స్రవంతి సీటుకానుకొని కునికిపాట్లు పడుతోంది. ఆమె భర్త ప్రభాకర్ కారు నడుపుతున్నాడు. పక్క ఊర్లో దగ్గరి బంధువుల ఇంట్లో పెళ్ళికి వెళ్ళి ఆ ముహూర్తం అయిన వెంటనే అదే రాత్రి బయల్దేరా రిద్దరూ.

"ఏంటోయ్! కాస్త కబుర్లు చెప్పొచ్చు కదా నిద్ర పోకపోతే" అన్నాడు ప్రభాకర్ స్రవంతి భుజంమీద చేయి వేస్తూ.

"అబ్బ! చాల్లా అలిసిపోయానండీ! నెల రోజులుగా నిద్రలే నట్లుంది నా ప్రాణానికి. మీకెట్లాగూ డ్రైవింగ్ తప్పదు. నన్ను నిద్ర పోనీకూడదూ!...." అంది బద్ధకంగా బలవంతానా కళ్ళు తెరిచి చూస్తూ స్రవంతి.

"ఇంటికి వెళ్ళాక ఏం చేస్తావ్? హాయిగా నిద్రపోవచ్చు, నాకంటే లక్ష వ్యాపకాలు గానీ...."

"ఇప్పుడు పైమెంత అయిందో - ఊరికింకా ఎప్పుడు చేరుతామో...."

"నాలుగు గంటలవుతోంది. ఇంకా గంటపైన పడుతుంది. ఊరు చేరడానికి" అన్నాడు ప్రభాకర్.

చల్లటి గాలి వీస్తుంటే చాలా ఆహ్లాదంగా ఉంది మనస్సుకి.

ప్రభాకర్, స్రవంతుల పెళ్ళై పది సంవత్సరాలు దాటింది. ఆ ఇద్దరిదీ అపురూప అన్యోన్య దాంపత్యం కాకపోయినా సాధారణ జీవితం గడుపుతున్నారు. ప్రభాకర్‌కి రెండు, మూడు బిజినెస్‌లలో పార్టనర్‌షిప్ ఉంది. అతను చాలావరకు బిజినెస్‌లో చాలా బిజీగా గడిపేవ్యక్తి. స్రవంతితో ఎక్కువ సమయం గడిపే తీరిక అతనికి ఉండదు. కానీ, స్రవంతి అంటే అతనికి చాలా ప్రేమ, సరదాగా ఉండే వ్యక్తి.

కానీ, ఆ సంసారంలో ముఖ్యమైన లోటు, పెద్ద లోటు పెళ్ళై ఇన్నేళ్ళైనా చిన్నారి అడుగులతో రావలసిన చిన్ని గెస్ట్ రాలేదు. కొద్దిగా ఆలస్యంగానైనా వస్తుందేమోనని ఆశగా ఎదురు చూశారే కానీ, ఆ ఆశ నిరాశే అయింది. అది శాశ్వతంగా కూడా నిరాశగానే మిగిలిపోయే పరిస్థితి అని తేలింది. స్రవంతికి, ప్రభాకర్‌కి కూడా పిల్లలు పుట్టే అవకాశం లేదని డాక్టర్ల పరీక్షలో తేలిన అంశం. స్రవంతికిది పెద్ద అఘాతం.

మగవాడు గనుకనేమో ప్రభాకర్ తన బాధ పైకి వ్యక్తం చెయ్యలేదు. అదీగాక అతని మనస్సెప్పుడూ పూర్తిగా తన బిజినెస్

పనుల్లో నిమగ్నమై ఉంటుంది. స్రవంతికి కావలసినవి సమకూర్చడం, ఆమె అడిగినవి తీర్చడం ఇది తన బాధ్యతగా, ఆమెకేలోటూ లేకుండా చూడటం తన కర్తవ్యంగా భావిస్తాడు ప్రభాకర్.

స్రవంతి మనసెప్పుడూ చిన్నబోయేఉంటుంది. సంతానయోగ్యత లేని తన బతుకు నిరర్ధక మనకుంటుంది. ఓ అబలగా ప్రతి క్షణం పరితపిస్తూనే ఉంటుంది. తీరని ఆ లోటు గురించి చేతనైనంతలో ఓదార్చడం మినహా ప్రభాకర్ ఏం చేయగలడు?

"ఎవర్నైనా పెంచుకుందాం" అని ఒకటి రెండుసార్లు అన్నాడు ప్రభాకర్- స్రవంతి కళ్ళనీళ్ళు పెట్టుకున్న సందర్భాల్లో. కానీ, ఆమె అవుననలేదు. కాదనలేదు. ఆ ఒరవడిలోనే పది కాలెండర్లు చిరిగిపోయినాయి. పది సంవత్సరాలు వయస్సులో కలవడం తప్ప చెప్పుకోతగ్గ మార్పులేదు.

"ఏవైనా పనులు పెట్టుకో స్రవంతీ! ఏదైనా క్లబ్‌లో చేరు', అన్నాడు ప్రభాకర్. "పుస్తకాలు చదువు. డిగ్రీలు సంపాదించుకో', అన్నాడు "కుట్లుసేర్చుకో, లేదా కావలసిన డబ్బు నేనిస్తాను. సొంతంగా ఓ స్కూలు ప్రారంభించు- అప్పుడు ఆ పిల్లలంతా నీ వాళ్ళే అవుతారు. పోనీ స్కూలు కష్టమనుకుంటే కాలక్షేపంగా ఓ శిశుసంరక్షణాలయం అంటే అదే బేబీ కేర్ సెంటర్ ప్రారంభించు. ఉద్యోగాలు చేసుకుంటున్న మహిళలకి అది ఉపయోగిస్తుంది. మనని మనం తీరిక లేకుండా ఉంచుకోగలిగితే నీ బాధ దానంతటదే దూరమవుతుంది" అన్నాడు.

కానీ, ఎన్ని చెప్పినా స్రవంతి మాత్రం చాలా నిర్లిప్తంగా ఉండి పోయింది.

"అదిగో నిద్ర తేలిపోయిందేమో కానీ, మళ్ళీ ఆలోచనలోకి వెళ్ళిపోయినావ్. చూడమ్మాయ్! బాధ నీకే కాదు నాకూఉంది. నాన్నా! అని పిలిపించుకోవాలన్న ఆశ ఉంది. ఆ హోదాకి వెళ్ళలేక పోయి నందుకు మనసులో నేనూ కుమిలిపోతాను. మనకు ప్రాప్తం లేనిదాన్ని గురించి ఆలోచించడం మానేసి చేయగలిగిన దాన్ని గురించి ఆలోచించ డం విజ్ఞుల లక్షణం. ఆఁ నీతో చెప్పకుండా ఓ పని చేశాను. రేపటి పేపర్లో ఒక ఎడ్వర్టయిజ్‌మెంట్ ఇచ్చాను. స్రవంతీ బేబీ కేర్ సెంటర్ ప్రారంభించబోతున్నామని...."

"ఆఁ" అంది స్రవంతి ఉలిక్కిపడి.

"ఇన్నేళ్ళనుంచి చెప్తూనేఉన్నాను. చెప్పి లాభమేమిటి? గోడలు, కుర్చీలు నిశ్శబ్దంగా విన్నట్లే నువ్వూ విన్నావు. నువ్వు ఉత్సాహంగా ఉండకపోతే క్రమంగా ఎట్లా మారుతావోనని భయపడి నీకు తప్పని సరిగా వ్యాపకం ఉండాలని అట్లా చేశాను."

"కానీ నాకసలు జీవితం మీదే ఆసక్తి లేదండీ...."

"స్రవంతీ! మనం ఇద్దరం ఒకరి కోసం ఒకరం బతకాలి. అవ కాశం ఉంది. డబ్బు ఉంది. నిరర్థకమైన జీవితం గడిపే బదులు జీవి తంలో ఒక లక్ష్యం పెట్టుకుంటే దాని కోసం మనం దీక్షగా పని చెయ్యొచ్చు. నన్నే చూడు. నా లోకమంతా బిజినెస్...."

"కానీ, కానీ ఆ సంపాదనంతా ఎవరికోసమండీ...."

"అదిగో మళ్ళీ అదే మాట. ఆ దృక్పథాన్నే మార్చుకోమంటు న్నాను...." ప్రభాకర్ ఆశాభావంతో ఆమెకి చెప్తూనే ఉన్నాడు. కారు ఊరి పొలిమేరల్లోకి వచ్చేసింది. అప్పుడే చీకటి రేకలు విచ్చు కుంటున్నాయి.

కారు కిటికీలోనుంచి బయటికి చూస్తూ కూర్చుంది స్రవంతి.

ఊరి బయట అన్నీ గుడిసెలు. అక్కడ కార్మికులు, పేద కూలీలు ఆ స్థలంలో గుడిసెలు వేసుకుని నివాసముంటున్నారు. అక్కడ ఏమాత్రం ఆరోగ్యవంతమైన పరిసరాలు లేవు. గుడిసెలకు ఓ పక్క మునిసిపాలిటీ వారి చెత్తకుండి ఉంది.

చెత్తకుండీ పూర్తిగా నిండిపోయి అటూ, ఇటూ ఓ రెండు గజాల దూరం వరకు చెత్త నిండి ఉంది.

ఆ చెత్తకుండీదగ్గర మొహం పక్కకు తిప్పుకోబోయిన స్రవంతి ఉలిక్కిపడింది. ఆ పక్కనే ఏదో కదిలినట్లై. కారు వేగంగా చెత్త కుండీ దాటి ముందుకు వెళ్ళిపోయింది.

"ఆపండి" అంది స్రవంతి.

ప్రభాకర్ ఎందుకు, ఏమిటి?' అంటూనే కారు ఆపాడు.

"కొద్దిగా వెనక్కి పోనివ్వండి" అంది.

చికాగ్గా చూశాడు ప్రభాకర్.

అతనికి చాలా అలసటగా ఉంది. చెత్తకుండీకి ఓ పది గజాల దూరంలో ఉంది కారు.

"పోన్లెండి మీరిక్కడే ఉండండి. నేనిప్పుడే వస్తాను" ఆతనితో ఏమీ చెప్పకుండానే కారు దిగేసింది స్రవంతి. ప్రభాకర్ మరింత ఆశ్చర్యపోయినాడు.

అతనూ కారు దిగాడు, అప్పటికి స్రవంతి చెత్తకుండీ పక్కనుంది.

ఈ ప్రపంచంలోకి అతిథిగా అడుగుపెట్టి ఓ నాలుగైదు రోజులు మాత్రం గడిచిన ఓ జీవి. ఓపిక లేనట్లు బలహీనంగా వినబడుతున్న ఏడుపు. పొత్తిళ్ళలో ఎర్రగా ముద్దొస్తున్న పిల్లవాడు.

స్రవంతి ఆ పసికందును తన చేతుల్లోకి తీసుకుంది. ఏ జంట తొందరపాటు వల్ల ఊపిరి పోసుకున్నాడో పాపం. చెత్తకుండీ ఆశ్రియమిచ్చింది. స్రవంతి మనసు ఆర్ద్రమై కళ్ళ నిండుగా నీళ్ళు నిండి పోయినై.

"స్రవంతీ! ఏమిటిది?"

"ఈ పసివాణ్ణి మనం తీసుకువెళ్దామండీ" అంది స్రవంతి ఆ బాబుని హొదివి పట్టుకుంటూ.

"ఎన్నాళ్ళుగానో ఎవర్నైనా పెంచుకుందామంటే వద్దన్నావు, మరి ఇదేమిటి?"

"ఇన్నాళ్ళూ అనాథ అంటే తెలియదండీ. అక్కడా ఇక్కడా చదవడమేగానీ, ఇంత దారుణమైన పరిస్థితినుంచి బయటపడి సంఘంలో ఎవరూ తన అని లేనివాళ్ళుగా జీవిస్తున్నారన్న కఠోర సత్యం ఇప్పుడు

కళ్ళముందు కదలాడుతోందండీ. నా కడుపు తరుక్కుపోతోంది...."
జీవితంలో కొన్ని సంఘటనలు నగ్నసత్యాలై కళ్ళముందు కదలాడు తుంటే అంది స్రవంతి.

"నీ ఇష్టం స్రవంతీ! నేనెప్పుడూ నీవన్నదాన్ని కాదనలేదు. ఇప్పుడూ నీ ఇష్టమే." చంటి పిల్లాణ్ణి పరిశీలనగా చూస్తూ అన్నాడు ప్రభాకర్.

"పదండి వెళ్దాం." భర్త వైపు సంతృప్తిగా చూస్తూ అంది స్రవంతి.

ఇద్దరూ కలిసి రెండడుగులు వేశారు, కారు వైపు. ఓ రెండు గుడిసెలకు అవతల ఉన్న ఓ గుడిసెలో నుంచి ఓ వ్యక్తి పరిగెత్తు కొచ్చాడు.

"ఆగండి, ఆ పిల్లోణ్ణి తీసుకెల్లడానికి ఈల్లేదు...."

"ఎవరో కని పారేసిన పిల్లాణ్ణి తీసుకెత్తే మీ కెందుకయ్యా...."
ప్రభాకర్ వింతగా చూశాడతనివైపు.

ఐదు నిముషాల్లో ఒక్కొక్క గుడిసె తలుపు తెరుచుకుని పెద్దగుంపుగా చేరారు. వాళ్ళల్లో వాళ్ళు గుసగుసలు-పిల్లవాణ్ణి ఎత్తుకుని నుంచున్న స్రవంతి వైపు, ప్రభాకర్ వైపు చూస్తూ అందులో ఒకతను అన్నాడు- "మీరా పిల్లాణ్ని తీసుకెళ్ళాలంటే మాకు డబ్బియ్యాలి...."

చాలా విపరీతంగా ఆశ్చర్యపోయాడు ప్రభాకర్. "డబ్బా? ఎందుకు?"

"ఎందుకేంది? ఈ పిల్లవాడు దొరికింది మా పేటలో, దీనిమీద మాదే అజమాయిషీ."

"కానీ, రోడ్డుమీదపడేసిన దిక్కులేని పిల్లాడిమీద మీకు హక్కా?"

"అవును దొరికింది మా వాడల. ఈన్ని తీసుకెళ్ళాలంటే మాకు డబ్బియ్యాల్సిందే...." మొట్టమొదట అక్కడికి వచ్చినవ్యక్తి అన్నాడు.

"ఇవ్వకపోతే?"

"ఇవ్వకపోతేనా? ఈపిల్లాన్ని వదిలిపెట్టి పోవాల్సిందే...."

"అప్పుడు ఈ దిక్కులేనివాణ్ని పెంచేదెవరు?" అడుగుతుంటే స్రవంతి కళ్ళు నీళ్ళతో నిండుకున్నాయి.

"మా ఇట్టమొచ్చినట్లు మేం చేస్తం. కానీ, మీరు తీసుకెల్లాలంటే మాకు డబ్బుకావాలె." అందులో ఇద్దరు ముగ్గురు మొండిగా వాదించారు.

వాళ్ళ గుంపుకూడా ఇంకా పెరిగింది. వాళ్ళమధ్య స్రవంతి, ప్రభాకర్ ముద్దాయిల్లా ఉన్నారు.

ఎవరో కన్న ఈ పసికందు మీద వీళ్ళకెందుకు హక్కు ఉంటుందో అర్థం కాలేదు ప్రభాకర్‌కి. వాళ్ళతో వాదన పెంచుకోవడం కూడా అతనికి ఇష్టం లేదు. దొరికిన పెన్నిధి చేజారిపోతుందేమో నన్నట్లుగా స్రవంతి ఆ పసిగుడ్డును హృదయానికి హత్తుకుని నిలబడింది.

ఇంత గందరగోళానికి కారణమైన ఆ పసిమొగ్గ మాత్రం నిశ్చింతగా, అమయికంగా స్రవంతి చేతుల్లో సేద దీరుతున్నాడు. పువ్వులా, గులాబి రేకులా ఉన్న ఆ పసివాణ్ణి కార్లో కూర్చోపెట్టుకుని క్షణాలమీద పారిపోతే వీళ్ళంతా ఏంచేస్తారు? అని. కానీ, ఆ విధంగా తాము ప్రవర్తించగలరా?

మెల్లగా ప్రభాకర్‌తో అంది. 'ఆ డబ్బేదో ఇచ్చి పిల్లాణ్ని తీసుకు వెళ్దాం' అని.

కానీ, అసలెందుకివ్వాలన్న పట్టుదల ప్రభాకర్‌ది. ఇద్దరి మధ్యా పిల్లాడేమవుతాడో అని స్రవంతి ఆందోళన. అయినా, అడిగాడు "ఎంత ఇవ్వాలి?" అని.

మళ్ళీ వాళ్ళలో వాళ్ళు తర్జనభర్జనలు, బేరాలు మొదలుపెట్టారు. ఓ పసికందు ప్రాణానికి విలువకడుతున్న ఆ ఘట్టం చూస్తుంటే స్రవంతి మనసు బాధతో విలవిలలాడుతోంది.

రేటు రెండు వందలు మొదల్కొని రెండువేల వరకూ ఉంది. నాలుగేళ్ళ కిందట ఒక ఆడపిల్లను ఇట్లాగే ఎవరో వదిలేస్తే వాళ్ళు వెయ్యి రూపాయలకు అమ్మారట. ఇప్పుడు అన్నింటి ధరలూ పెరిగినై కనక కనీసం రెండు వేలు కావాలన్నది వాళ్ళ వాదన.

"ఈ పిల్లవాణ్ని ఇక్కడే వదిలి వెళితే మీరే పెంచుతారా?...." ఆగలేక అడిగింది స్రవంతి.

"మేమేమన్న చేస్కుంటం. మీకిట్టమైతే డబ్బిచ్చి తీసకపొండి.
' నిష్కర్షగా అన్నాడు అందులో ఒకడు.

"ఏ కాలో చెయ్యో విరిచి, లేకపోతే కళ్ళు పోగొట్టి బిచ్చగాణ్ని
మోనండీ" భయంగా అంది స్రవంతి.

"మరేంచేద్దాం?" అన్నాడు ప్రభాకర్ సాలోచనగా.

"వాళ్ళు అడిగినంతా ఇచ్చెయ్యండి. నాకీపిల్లాణ్ని వదలాలనిలేదు"
స్రవంతి. ఆమెలో అప్పటికే ఆ పసికందు మీద అనురాగం.
ేత్తోంది.

'అట్లాగే' అన్నట్లు తల ఊపి జేబులో చెయ్యిపెట్టాడు ప్రభాకర్.
నిమిషంలో అక్కడొక పోలీసు జీపు ఆగడం, అందులోంచి
క్టర్ మధు దిగడం ఒకేసారి జరిగాయి. ఆశ్చర్యంగా చూశాడు
ర్. మిగిలిన అందరూ దిగ్భ్రాంతిలో పడిపోయారు. ఇంత
ౖ పోలీసువాళ్ళు ఎట్లా వచ్చారో అర్థం కాలేదు. జీపు దూరం
చూస్తూనే కొంతమంది అక్కడ్నుంచి తప్పుకున్నారు. కానీ,
కేసిన కొంతమంది మాత్రం అక్కడే ఉన్నారు.

మధు వస్తూనే ప్రభాకర్‌తో చెయ్యి కలిపాడు. "ఏమిటోయ్
ావడం యాదృచ్ఛికమా గొడవ తెలిసి వచ్చావా?" అన్నాడు
.

"ఇక్కడ నువ్వుంటావని తెలియదుగానీ. గొడవ జరుగుతోందని
చ్చాను."

తెన్నేటి

"ఎవరు చెప్పారు" అన్నాడు ప్రభాకర్.

ప్రభాకర్, మధు చాలా ఏళ్ళుగా మంచి మిత్రులు.

"పోండి ఎవరి దారిన వాళ్ళు - పిచ్చి వేషాలు వేస్తే లో తోయించేస్తా" అని గదిమేసరికి ఎక్కడివాళ్ళక్కడ వెళ్ళిపోయి గుసుస్తూ, తిట్టుకుంటూ. చేతికందే డబ్బు పోయిందే అని బాధగా ఓ పూట అందరికీ నోరు తడుపుకోవడానికి పనికి వచ్చేది... ఎవరిలో వారు నిట్టూర్చుకున్నారు.

స్రవంతి నూతం ఆనందంగా ఊపిరి తీసుకుంది. కారు నడుస్తూ పభాకర్ వ్యంగ్యంగా అన్నాడు- "మీ డిపార్టుమెంట్ ఇంత కరెక్టుగా క్రైముకి వచ్చి ఆదుకుంటారని నాకీరోజు తెలియదు సుషా. చాలా ఆశ్చర్యంగా ఉంది."

"ఆఁ చాల్లేవోయ్ చెణుకులు. నాకూ ఎవరో ఫోన్ చే ఇక్కడ గొడవ జరుగుతున్నదని...." అన్నాడు మధు.

ప్రభాకర్, స్రవంతి ఒకేసారి ఆశ్చర్యపోయినారు. ఫో చేసి ఉంటారు' అని చుట్టూ ఓ సారి పరిశీలనగా చూశారు. కనిపించలేదు. ప్రభాకర్ మధుకి థ్యాంక్స్ చెప్పి కారెక్కాడు. జీప్ వైపు నడిచాడు. స్రవంతి ఆనందంగా పసికందును అనిర్వచనీయమైన అనుభూతికి లోనవుతోంది

అయితే, పచ్చమేడలో దూరంగా ఉన్న ఓ వనిత ఈ వేశాన్ని మొదట్నుంచి కుతూహలంగా చూస్తూ, చివరికి క తుడుచుకుని లోపలికి వెళ్ళింది. కొబ్బరిచెట్టు ఆకులు అడ్డుగా దున ఆమె ఎవరి దృష్టిలోకి రాక తెరమరుగయింది.

(ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక, 11-

కథలు

గంతే.

చేస్తా

అంది
పెరిగి

అదే
ఇన్నె
ప్రభా
పొద్దున్న
నుంచి
మొండి

నువ్వు
మధుతో

తెలిసే